# సింధు

- చెన్ను సుశీలా రామ




గడిలో గోడ గడియారం ఠంగు ఠంగుమంటూ ఐదు గంటలు కొట్టింది. అప్పుడే మాగన్నుగా నిద్రపట్టిన సింధు... ఉలిక్కిపడి కళ్ళు తెరిచింది. రోజూ లేచే సమయం అదే అయినా ఆ రోజు ఆమెకు చాలా బద్ధకంగా, అలసటగా ఉంది. రాత్రంతా, చంటిపిల్ల పాలకోసం తల్లిని పీకుతూనే ఉంది. పాలు లేక తల్లి, పాలు రాక పిల్ల బాధ పడుతూనే ఉన్నారు. ఇంక, తల్లి దగ్గర పాలు లేవని వేలు నోట్లో వేసుకుని, నిద్ర లోకి జారుకుంది చంటిది. ఇంకా స్సేపు పడుకు నుంటే, బావుం డునని ఉంది సింధుకు.

కాని, అది కుదిరే పని కాదని, బద్ధకాన్నంతా చుట్టబెట్టి ఓ పక్కకు పెట్టి అలికిడి కాకుండా మెల్లగా లేచి కూతురి ఒంట మీద దుప్పటి కప్పి లేచి ఇవతలి కొచ్చింది. ఏ మిషనుకైనా రిపేరొస్తే కొంతకాలమన్నా రెస్టుగా, ఓ మూలన ఉంచుతారుగానీ, మధ్యతరగతి గృహిణి పరిస్థితి అలా కాదు. ఆమె ఎలాంటి స్థితిలోనున్నా లేవకపోతే, ఎక్కడి పనులు ఎక్కడివక్కడే స్తంభించిపోతాయి. మగాళ్ళు ఆఫీసులకు, పిల్లలు స్కూళ్ళకు సక్రమంగా వెళ్ళి రావాలంటే... అదంతా ఆ ఇంటి ఇల్లాలిమీదే ఆధారపడి ఉంటుంది.

సింధు హడావుడిగా కాలకృత్యాలు తీర్చుకుని స్నానం చేసి దేవునిపటం ముందు దీపం వెలిగించి గండం పెట్టుకుని యుద్ధానికి సన్నద్ధమై వెళ్తున్న సైనికురాలిలా గబగబా వంటగదిలోకి చొరబడింది. రాత్రి సింకులో పడేసివున్న అంట్ల గిన్నెలన్నీ తోమి బోర్లించేసరికి పాల ప్యాకెట్లు వచ్చాయి. వాటిని కట్‌చేసి పాత్రలోకి వొంపి, స్టవ్ ముట్టించి పెట్టింది. పెరట్లోకెళ్ళి నూతిలోని నీళ్ళు తోడి, బాయిలర్‌లో నింపి బొగ్గులేసి అంటించింది. గదులు, పెరడు, తుడ్చుకొచ్చింది. స్టౌమీద ఇడ్లీ కుక్కర్ పెట్టి కూరలు ముందేసుకుని తరిగి, బియ్యం కడిగి రెడీగా వుంచుకుంది. పాలు రెండు పొంగులు రానిచ్చి, దించి ఓ పక్కన పెట్టి మూత పెట్టింది. ఇడ్లీ కుక్కర్‌లోని ఇడ్లీలు తీసి హాట్‌ప్యాక్‌లో సర్దింది. రెండు స్టవ్‌ల మీద అన్నం, కూరా పెట్టింది.

ఇంతలోకి అత్త మామలు లేవడంతో వాళ్ళకు బెడ్‌కాఫీ కలిపి ఇచ్చింది. తనూ ఓ కప్పు కాఫీ కలుపుకుంది. అటు తిరుగుతూ ఇటు తిరుగుతూ ఒక్కో గుక్కెడు కాఫీ గొంతులో పోసుకోసాగింది. ఆఖరున చల్లగా వున్న ద్రవాన్ని కాస్తా మంచినీళ్ళలా తాగేసింది. భర్త లేవడంతో అతనికన్నీ అమర్చి అందించింది. ఇంతలో చంటిది లేచి ఆరున్నొక్క రాగం ఆలపించింది. గబగబా అటు పరుగెత్తుకెళ్ళి కూతుర్ని చంకనేసుకుంది సింధు. తిరిగి తల్లి భుజం మీద తల వాల్చి నిద్రపోయింది చంటిది. దాన్నలా భుజాన్నుంచుకునే బాక్సులో టిఫిన్ సర్ది భర్తకందించింది.

"ఏమండీ... పాపకు పాలడబ్బా అయిపోయింది." ఆఫీసుకు బయల్దేరబోతున్న భర్తకు చెప్పింది సింధు.

"తెల్లవారిందా... నీ దండకానికి? శుభమా అంటూ ఉదయాన్నే ఆఫీసుకు బయలుదేరుతుంటే, నీ దరిద్రగొట్టు ముఖంతో ఎదురొచ్చావన్న మాట. ఇంకీ రోజు నాకు అన్నీ అపశకునాలే... ఆఫీసరుతో చివాట్లు తినాలి. దారిలోనే పట్టుకుని అప్పులాళ్ళు పీక్కు తింటారు".

"ఏవే సింధూ... నీకెన్నిసార్లు చెప్పానే... మగాడు బైటికెళ్ళే సమయంలో అది పత్రా, ఇది పత్రా అని చెప్పకూడదు..., వాళ్ళ మూడ్ పాడైపోతుంది అని..." దీర్ఘం తీస్తూ కోడల్ని మందలించింది సీతమ్మ.



## ప్రేమ మీద నమ్మకం లేదు

అమృతా అరోరాకు, అమీషా సోదరుడు అస్మిత్ పటేల్‌కు మధ్య లవ్ ఎఫైర్ నడుస్తున్న విషయం తెలిసిందే. అయితే అమృతా మాత్రం మా మధ్య ఎలాంటి లవ్ ఎఫైర్ లేదు. నాకు అసలు ప్రేమ మీద నమ్మకం లేదు. ప్రేమ మనిషిని బలహీనపరుస్తుంది. అలాగే మనసులను గాయపరుస్తుంది అంటూ పెద్ద పెద్ద డైలాగ్స్ చెబుతోంది. నేను కెరీర్ మీద ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నాను. ఇతర విషయాల మీద నాకు ఆసక్తి లేదు అంటోంది. ఇంతకీ అమృతా ప్రేమ ఫలించినట్లా విఫలమైనట్లా అన్నది తెలియడం లేదు.

"సర్లే... నీ కోడలికంత కామన్‌సెన్సుంటే బాగానే వుండును... ఏవే నీ చెవుల్లో సీసంగానీ కరిగించి పోసుకున్నావా? ఆ పిల్ల పిశాచం అలా ఇల్లెగిరి పోయేలా ఏడుస్తోంటే వినిపించడం లేదూ?" భార్యమీద మండిపడ్డాడు సతీష్.

"దానికి ఆకలయ్యి ఏడుస్తోందండీ. నన్నేం చెయ్యమంటారు? నిన్ననగా పాలడబ్బా అయిపోయింది. నా దగ్గర పాలు లేవు. మరెలా దాన్ని ఊర్కోబెట్టేది?"

"నీది మరీ చోద్యం కాకపోతే దానికి పంచదారో, పటికబెల్లం నీళ్ళో పట్టించకూడదటే? అబ్బే.. బోల్డు డబ్బు పోసి బజార్లో ఆ పాలపిండి డబ్బానే కావాలి నీకు. పిల్లలు బళ్ళో కెళ్ళేవరకూ పాలిచ్చి పెంచేవాళ్ళం మరి నువ్వో, ఇప్పుడే నీ దగ్గర పాల్లేవంటున్నావ్. నీది మరీ విడ్డూరంగా వుందే కోడలుపిల్లా.... ఒరే అబ్బీ నీ పెళ్ళాం అందం చెడిపోతుందని చంటిదానికి పాలివ్వడం లేదురా... దాన్నే అందంగా నా దగ్గర పాల్లేవు అనేస్తుంది." ఇకిలిస్తూ అంది సీతమ్మ.

"నిజం చెప్పావే అమ్మా. దీని మొహానికో అందం. అది చెడిపోకుండా చూసుకోవడమూను. దేభ్యం మొహం ఇదీను. ఎర్రతోలు తప్పించి ఏం వుంది దీని దగ్గర? ఫో... లోపలికి పోయి అమ్మ చెప్పినట్లు ఆ నీళ్ళేవో కలిపి ఆ పిశాచి గొంతులో పొయ్యి. రాత్రిలాగా దాని ఏడుపుతో నాకు నిద్రాభంగమయ్యిందో... దాని గొంతు, నీ గొంతు నొక్కి పారేస్తా... పీడా విరగడైపోతుంది...." భార్యని చివాట్లేసి రుసరుసలాడుతూ బైటికెళ్ళి పోయాడు సతీష్.

"ఏవే సింధూ నీకు బుద్ధి జ్ఞానం ఉందటే...? పగలల్లా బైట గొడ్డుచాకిరీ చేసి ఇంటికొచ్చిన నా బిడ్డకి రాత్రులు కంటి నిండా నిద్ర కూడా లేకుండా చేస్తున్నావా? అబ్బెబ్బే... మొగుడ్నెలా చూసుకోవాలో కూడా చాతకాని దానివి దొరికావు మా ప్రాణానికి. ఏం చేస్తాం. చేసుకున్నవాళ్ళకి చేసుకున్నంత మహదేవా అని".

"ఏంటే మహదేవా అంటున్నావ్" లోపల్నుండి సింధు మామగారు కోదండం ముక్కు పొడుం పీలుస్తూ వచ్చాడు.

"ఆఁ... ఏవుందీ... మీ కోడలి భాగోతం చెప్పుకుని మురిసిపోతున్నాం... అబ్బాయికి రాత్రులు నిద్రలు లేకుండా చేస్తుందట..."

"ఏవిటీ... నిజంగానే.. అయితే కోడలు పిల్ల మంచి రసికురాలన్న మాట... " వెకిలిగా నవ్వుతున్న మాంగార్ని చూస్తుంటే ఒంటిమీద తేళ్ళు జెర్రులు పాకుతున్నట్టనిపించి... చప్పున అక్కడ్నుంచి వెళ్ళిపోయింది సింధు.

ఆరు నెలల చంటిపిల్ల ఏడుస్తూ నీరసంగా మంచంమీద పడుకునుంది. కుతుర్నలా చూడగానే కన్నతల్లి ప్రాణం కదిలిపోయింది. తన్నుకొస్తున్న దుఃఖాన్ని పళ్ళబిగువున ఆపుకుంటూ, వంటగదిలోకి వెళ్ళి గ్లాసుతో నీళ్ళు ముంచి పంచదార వేసి స్పూన్‌తో కరగబెడుతోంది. ఇంతలోకి సీతమ్మ అక్కడికొచ్చి కోడలిమీద చిందులు తొక్కింది.

"అబ్బెబ్బే... నువ్వసలు సంసారానికి సరైన మనిషివి కాదే... సంసారం చక్కదిద్దుకునే తీరిదేనా? ఆ గుంట వయస్సెంత? దానికి పట్టడానికి ఇంత పంచదార వేస్తు చేస్తావా? పంచదార కిలో ఎంత ఖరీదో నీకసలు తెలుసునటే? అయినా ఈ మధ్య ఏ డాక్టరు చెప్పినా పంచదార వైట్ పాయిజన్ అంటున్నారు గదే... నీ మట్టుకు నువ్వు ఇంత పంచదార నీళ్ళల్లో కరిగించి దానికి పట్టిస్తే అది గుటుక్కుమనదూ..." మాట్లాడుతూనే కోడలి చేతిలోని గ్లాసందుకుని గటగటా తాగేసింది సీతమ్మ.

మారుమాట్లాడలేని సింధు గబగబగా గదిలోకెళ్ళి పిల్లని అడ్డాల్లో వేసుకుంది. "ఆ... అద్గదీ.. మాతృమూర్తి లక్షణమంటే... పిల్లకి సంవత్సరం నిండేదాకా, నీ పాలే పట్టాలి. తెల్సిందా కోడలుపిల్లా?" అత్తగారి మాటలు సింధు నెత్తిన పిడుగులు కురిపించాయి. ఎంతకీ పాలు రాక అలాగే సొమ్మసిల్లి నిద్రపోయింది చంటిపిల్ల.

* * *

ఆ రాత్రి భర్తకి నచ్చచెప్పే ధోరణిలో మెల్లగా బ్రతిమాలుతూ చెప్పింది సింధు. "ఏవండీ! మన పాపని చూశారా? ఎంత చిక్కిపోయిందో? దానికి పాలు చాలడం లేదండీ. ఎదిగే వయసులో సరైన డైట్ ఇవ్వకపోతే పిల్లల హెల్త్ పాడైపోతుంది. మన పాప వయస్సే పక్కింటి పిన్నిగారి మనవరాలిది. దాన్ని చూడండి. ఎంత ముద్దుగా, బొద్దుగా వుంటుందో. మీరు చూస్తే పాలడబ్బా తీసుకురావడంలేదు. అత్తయ్య చూస్తే పాపకి సంవత్సరం వయసొచ్చే వరకూ నా పాలే పట్టాలంటున్నారు. పాల పేకెట్లు ఎగ్స్ట్రా తీసుకోడానికి వీల్లేదంటారు. ఎలాగండీ... నేనేం చెయ్యను చెప్పండి?" కళ్ళనీళ్ళ పర్యంతమైపోయింది సింధు.

"ఆపవే ఏడుపుగొట్టు మొహందానా. అందరూ పిల్లలకి పాలు పట్టే పెంచుతున్నారా? ఇంత అన్నం పడెయ్యి..."

"అన్నమూ పెడుతున్నానండీ. కాని, పది రోజుల్నాడు జొరం వచ్చిందగ్గర్నుండీ అది మెతుకు ముట్టడంలేదు. అన్నమూ తినక, పాలూ పట్టకపోతే అదేమైపోతుందోనని భయంగా వుంది. పిల్లలకు పాలు తప్పనిసరిగా పట్టాలి. ఆ విషయం మీకు మాత్రం తెలీదా?"

"ఏంటే ఊర్కే లా పాయింట్లు లాగుతున్నావ్? దానికి పాలడబ్బాలు కొనే స్తోమతు నాకు లేదు. అంతే...."

"అలాగంటే ఎలాగండీ? కన్నతండ్రి మీరే పట్టించుకోకపోతే అదేమైపోతుంది? ఏ అవసరాలైనా కన్నబిడ్డల తర్వాతే గదా!"

"అంటే... అంటే... ఏంటే నీ ఉద్దేశం?" చేతిలో సిగరెట్ తీసి, విసురుగా నేలకేసి కొట్టి లేచి నిలబడ్డాడు సతీష్.

ఒళ్ళో వున్న కూతుర్ని తీసి మంచంమీద పడుకోబెట్టింది సింధు. "ఏం లేదండీ... రోజుకి మీరెన్ని సిగరెట్లు కాలుస్తున్నారు? క్లబ్బుకెళ్ళి ఎన్ని

# ఆడాళ్లూ మీకు జోహారు

కాకాని కమల

## ఇంతే సంగతులు మరి!

కట్నం తీసుకోవటం, ఇవ్వటం రెండూ నేరమే. అయినా ఆ రెండూ యధేచ్ఛగా సాగిపోతున్నాయి. సరికదా వరకట్నం వేధింపులు, చావులు కూడా రోజురోజుకీ ఎక్కువ అవుతున్నాయి. దానికి కారణం, సంసారాలు ఎక్కడ నాశనం అవుతాయో, కూతుర్ని బ్రతుకంతా ఇంట్లో పెట్టుకుంటే పరువు తక్కువ అని తలచిన ఆడపిల్ల తల్లిదండ్రులు, అప్పో సప్పో చేసి అల్లుడి గొంతెమ్మ కోరికలు తీరుస్తున్నారు. అందుబాటులో 'ఉమెన్ ప్రొటెక్షన్ సెల్' వంటివి ఉన్నా ఉపయోగించుకునేందుకు ముందుకి రావటం లేదు. కారణం ఇంటి గుట్టు రచ్చకి ఎక్కటం ఇష్టం లేకపోవడం. అయితే, ఇటువంటి పరిస్థితులు అన్నీ ఒక ప్రక్క ప్రోగుపడి ఉన్నా, కొంతమంది ఆత్మాభిమానం గల స్త్రీలు అలా డబ్బు పిశాచం ఎత్తిన భర్త తనకి వద్దని తెగతెంపులు చేసుకునేందుకు సిద్ధపడుతున్నారు.

ఇటువంటి విషయాల్లో స్త్రీల జీవితాలు బాగుపడాలంటే ఎదురు తిరగటమే చాలా అవసరం.

రాయంచాపూర్, శారదానగర్‌లో నివసిస్తున్న బి. సుదర్శన్ కూతురు నాగరాణికి, చిలకలగూడా (హైదరాబాద్) నివాసి కె. ప్రభాకర్ కుమారుడు రంజిత్ కుమార్‌తో 2000 మార్చి 12న వివాహం జరిగింది. నాలుగు లక్షల కట్నం, దీపావళి పండుగకు హీరోహోండా, మరో పది వేలు అదనంగా ఇచ్చారు. కొన్నాళ్ళు సుఖ సంతోషాలతో జరిగిన వీరి సంసారంలో నవంబరు 18, 2001న వీరికి పాప పుట్టింది. అంతకుముందే నాగరాణి అత్త కవిత స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో స్కానింగ్ చేయిస్తే ఆడపిల్ల అని తేలింది. ఆడపిల్ల పుట్టింది కనుక ఐదు లక్షలు డిపాజిట్ చేయాలని అత్త, ఆడపడుచులు నాగరాణిని డిమాండ్ చేశారు. ఎన్నో ఇబ్బందులకి గురి చేశారు. 60 తులాల బంగారం కావాలని వేధిస్తే 40 తులాల బంగారం ముట్టచెప్పారు. 20 తులాల కోసం గడువు ఇప్పించి వారొక ఇంట్లో కాపురం పెట్టించారు. అయినప్పటికీ అక్కడికి వెళ్ళి అదనంగా కట్నం కావాలని డిమాండు చేస్తూ మళ్ళీ చిత్రహింసలకు గురిచెయ్య సాగారు. అత్త కవిత, మామ ప్రభాకర్, భర్త రంజిత్ కుమార్,




ఆడపడుచు ప్రతిభల వేధింపుల నుండి విముక్తి కల్పించి న్యాయం చెయ్యాలని కోరుతూ ఉప్పల్ పోలీసులకు నాగరాణి ఫిర్యాదు చేసింది. ఆత్మహత్యో లేక కూతురితో సహా కిరసనాయిలు పోసుకుని అగ్గి అంటించుకోవటమో కాకుండా ధైర్యంగా పోలీసులకి చెప్పిన నాగరాణి ఎక్స్‌లెంట్ పెరఫామెన్స్ .... గో ఎహెడ్.... బి బ్రేవ్ అనటం సహజమే కదండీ! ❀

---

డబ్బులు తగలేస్తున్నారు? అవి కొంచెం తగ్గించుకుంటే..." అంతే.. ఆమె చెంప చెళ్ళుమంది.

"రాస్కెల్... నన్నే నిలదీసేంతదానవయ్యావా? నేను ఎన్ని సిగరెట్లు తగలేస్తే నీకేంటి? క్లబ్బుకెళ్ళి తాగితే నీకేంటి? పేకాడితే నీకేంటి? నేను సంపాయించుకుంటున్నాను. నా ఇష్టమొచ్చినట్టు తగలేసుకుంటాను. ఇదేవన్నా నీ బాబు సొమ్మా? నన్ను క్రాస్ ఎగ్జామిన్ చేస్తున్నావు?"

కొడుకు అరుపులకు సీతమ్మ, కోదండం అక్కడికొచ్చి చేరిపోయారు. "ఏంట్రా అబ్బాయ్! ఏం జరిగింది?"

"ఏవుందీ... దీనికి కళ్ళు నెత్తికెక్కాయి నాన్నా. అందుకే నన్ను జమాఖర్చులడుగుతోంది".

"అడగదు మరీ... చదువుకుందిగదా, ఆ టెంపరితనం నీ దగ్గర చూపిస్తుంది. రామరామ... ఎవరింట్లోనైనా చూడు ఆడది అణిగిమణిగి పడుంటుంది. కాని ఇలా మాటకు మాట చెప్తూ వితండవాదానికి దిగేదాన్ని నీ పెళ్ళాన్నే చూశాం. ఏం చేస్తాం అంతా మన తలరాత... ఊఁ.. కదలండి... చూసిన చోద్యం చాలు..."

* * *

"ఏవండీ నేను కూడా ఏదన్నా ఉద్యోగం చేస్తాను... ఎక్కడన్నా నాకు పని చూడండి. వేణ్ణీళ్ళకు చన్నీళ్ళుగా ఉంటుంది."

"ఏంటీ... ఉద్యోగం వెలగబెడ్తావా? నీ మొహానికదొక్కటే తక్కువ, అమ్మా చూడవే ఇది ఉద్యోగం చేస్తుందటే..." కొడుకు అరుపుల్తో వెంటనే అక్కడ ప్రత్యక్షమైపోయింది సీతమ్మ.

"ఏంటీ కోడలుపిల్ల ఉద్యోగం చేస్తుందా? మరి ఇంట్లో పనెవరు చేస్తారనుకుంటుందిరా...?"

"ఇంకెవరు చేస్తారు... దీని బాబు, అమ్మ చేస్తారు. ఏవే అలా చేస్తావా? నీ బాబుని, అమ్మని రప్పించి నీ ఇంట్లో పని మనుషులుగా పెట్టు... అదీ జీతం బత్తెం లేకుండా..." అదో పెద్ద జోకైనట్లు తల్లీ కొడుకులిద్దరూ పగలబడి నవ్వసాగారు. సింధు ముఖం నల్లగా మాడిపోయింది.

"అది కాదురా అబ్బాయ్.... ఇరవై నాలుగ్గంటలూ ఇంట్లో వుంటే... మన ముగ్గురి ముఖాలే చూడాలి. అదే గడప దాటి వీధిన పడిందనుకో, రకరకాల మనుషుల్ని చూడొచ్చు... రకరకాల సరదాలు తీర్చుకోవచ్చు."

"నిజం చెప్పావే అమ్మా... దీని ప్లానదే..."


బురద మీద రాయేస్తే అది తన ముఖాన్నే చిమ్ముతుందని దేనికీ నోరిప్పకుండా వుండిపోయింది సింధు.

* * *

"ఏవండీ నేనో మాట అడుగుతానుగానీ, కోపగించుకోకండేం? నాకు నిన్ననే తెలిసిందీ మాట... మీరు మీ ఆఫీసులో పనిచేసే స్టెనోతో క్లోజ్‌గా తిరుగుతున్నారట.... ఆమె ఇంటికి కూడా వెళ్ళొస్తున్నారట..." సందేహంగా అడిగింది సింధు.

నోట్లో సిగరెట్ తీసి పట్టుకుని పొగ విలాసంగా వదుల్తూ.. చిద్విలాసంగా నవ్వాడు సతీష్. "ఓహో ఈ వార్త నీ దాకా వచ్చిందన్న మాట. మంచిది... నేనే చెపుదామనుకుంటున్నాను. నాకా శ్రమ

లేకుండా చేశావు. ఇదిగో దేభ్యం మొహమా... నే చెప్పేది జాగ్రత్తగా విను... ఆ స్టెనో.. అదే నా గర్ల్ ఫ్రెండ్ రోజీ... బంగారు గుడ్లు పెట్టే బాతు... రెండేళ్ళ నాడు తొందరపడి నిన్ను కట్టుకున్నాగానీ, కాస్త ముందుగా పరిచయమయ్యుంటే ఆ రోజీనే చేసుకునే వాణ్ని. అయినా ఇప్పుడైతే మాత్రం ఏవుందిలే... నువ్విలాగే వుండు... ఎప్పుడన్నా రోజీని ఇంటికి తీసుకొచ్చినా నువ్వు సకల మర్యాదలు చెయ్యాలి. రోజీకి నా అన్న వాళ్ళెవరూ లేరు. నన్ను గాఢంగా ప్రేమిస్తోంది. నేను కాదంటే చచ్చిపోతానంటోంది. నిజంగా రోజీలాంటి బంగారు పిచ్చుక దొరకడం నా అదృష్టం. ఏదో కాలక్షేపానికి ఉద్యోగం చేస్తుందిగానీ, తన వెనకాల లెక్కలేనన్ని ఆస్తిపాస్తులు పడి మూలుగుతున్నాయి. వాటిని ఎవ్వరూ ఎగరేసుకు పోకుండా సంరక్షించే నాథుడు కొరకు వెదుకుతుంటే నేను కనిపించానట. నాలోని సమర్థతని, సిన్సియారిటీని చూసి నాపై మనసు పారేసుకుంది. నేను పెళ్ళయినవాణ్నని తెలిసి మొదట కొంచెం బాధపడింది. కాని వెంటనే, నన్నర్థం చేసుకుంది. పెళ్ళయినవాడినైనా సరే నన్ను తప్ప మరొకళ్ళని కన్నెత్తైనా చూడనంది. చూశావా, రోజీది ఎంత గాఢమైన ప్రేమో. తను కో అంటే కోటి మంది కుర్రాళ్ళు క్యూ కట్టి తనెదుట నిలబడ్తారు. కాని, నన్నే లైక్ చేస్తుందంటే... అదంతా నా లక్. ఏంటీ ముఖం అలా ఆముదం తాగినట్టు పెట్టావ్? నీకు ఇష్టం లేదని చెప్పబోతున్నావు. అంతే కదూ! కాని, ఇక్కడ నీ బోడి ఇష్టా ఇష్టాల్ని ఎవ్వరూ అడగబోవడంలేదు. నోరెత్తకుండా, కుక్కిన పేనులా పడుంటేనే నీకీ కొంపలో పుడ్డు దొరికేది. అది గుర్తుంచుకో. నాగ్గనక చిరాకేసి నిన్ను మెడపట్టి గెంటేశాననుకో... నీ పుట్టింట్లో ఏవుంది? నీ అమ్మా, బాబే చిప్ప, కర్ర పట్టుకుని తిరుగుతున్నారాయే... అక్కడికెళ్తే నీకు రాలేది బూడిదే... ఆఁ అన్నట్టు చెప్పడం మరిచాను... రేపు రోజీ బర్త్‌డే. రేపు సాయంత్రం తననిక్కడికి తీసుకొస్తాను. రేపు రాత్రికి డిన్నరిక్కడే. తనకిష్టమైన ఐటమ్స్ అన్నీ చెప్తాను. రుచిగా, శుచిగా వండి వుంచు. అంతేకాదు, రేపు రాత్రిక్కడే వుండిపోతుంది రోజీ. ఈ బెడ్‌రూం బాగా డెకరేట్ చేసి వుంచాల్సిన డ్యూటీ కూడా నీదే. తెల్సిందా? ఇదే ఫస్ట్ టైం రోజీ ఇక్కడికి రావడం.. అరేంజ్‌మెంట్స్ అదిరిపోవాలి. ఏంటీ అర్థమైందా? వట్టి పప్పుసుద్దవి. దేనికీ ఎక్స్‌ప్రెషన్సుండవు..."




* * *

ఆ రోజు భోజనాలు చేస్తుండగా, బాంబు పేల్చాడు సతీష్ "అమ్మా... రోజీకి ఇలా వుండటం బాగాలేదట... తన మెళ్ళో తాళి కట్టమంటుందే.. అదే ఆడదాని మెళ్ళో... తాళి, లైసెన్సు బిళ్ళ లాంటిది గదా... అదుంటే ఏ వెధవా దగ్గరకు రావడానికి జంకుతాడు... లేకపోతే ప్రతి రాస్కెల్‌కీ ఆశగానే ఉంటుంది. కంచెలేని చేనుని పాడుజెయ్యడానికి ప్రతి పశువూ ప్రయత్నిస్తుంది గదా... అందుకే మంచి రోజు చూసి తన మెళ్ళో తాళి కడదామనుకుంటున్నాను..."

"భేష్!... మంచి నిర్ణయం తీస్కున్నావ్‌రా అబ్బాయ్... అమ్మాయి లక్ష్మీపుత్రిక. మనకిక దేనికీ లోటు లేకుండా చూసుకుంటుంది..."

"అవునండీ... ఏవో అనుకున్నానుగానీ, మనబ్బాయి చాలా తెలివైనవాడండీ... రోజీని చూస్తే నా కళ్ళు చెదిరిపోయాయనుకోండి. నిలువెల్లా బంగారం తొడుగుతో వచ్చింది. తన వంటిమీదున్న వస్తువుల్లాంటివి మరో నాలుగు సెట్లు వున్నాయంట బేంకు లాకర్‌లో. నేను మాత్రం ఏం చేస్కుంటాను... ఎన్నని పెట్టుకుంటాను... మీ అబ్బాయి నా మెళ్ళో తాళి కట్టిన మరుక్షణం కాసులపేరు, రాళ్ళగాజులు, పగడాల చెవికమ్మలు నాకిచ్చేస్తానంది. ఇలా మీరు బోసి మెడతో చేతులకి మట్టి గాజుల్తో వుంటే చూళ్ళేకపోతున్నానత్తయ్యా అంది పిచ్చి తల్లి..."

"నిజమేనమ్మా... కానీ, రోజీ మెళ్ళో తాళి కట్టాలంటే, ముందుగా, ఈ దేభ్యం మొహం దగ్గర్నుండి విడాకులు తీసుకోవాలే..."

"ఓస్.. విడాకులేగా... అదెంత పని? ఏవే సింధూ! ఏదో నామకా ఊర్కే లాంఛనప్రాయంగా ఆ విడాకుల పత్రంమీద సంతకం పెట్టేయమ్మా..."

"అవును... పెట్టేయమ్మా... అలాగని నిన్ను మేం అన్యాయం చేస్తామనుకోకు. ఎప్పట్లాగే ఇలాగే, ఇక్కడుండువుగాని, నీ స్థానం నీకుంటుంది... ఏవంటావ్?"

"ఆ ఏవంటుంది... చచ్చినట్టు ఒప్పుకుంటుంది..."

"నేను ఒప్పుకోను" సింధు నోట వచ్చిన మాటలు, పిడుగుల్లై పడ్డాయి.

"ఏంటే నువ్వు ఒప్పుకునేది. నీ తల్లో జేజమ్మయినా సరే ఒప్పుకుని తీరాల్సిందే..."

"నాలో లోపమేంటో చెప్పండి. అంతేగాని, వట్టినే విడాకుల పత్రం మీద సంతకం నేను ఛస్తే చేయను..."

"ఓహో... ఇంతకాలం నోట్లో నాలిక లేదనుకున్నాం... పిట్ట బాగానే కూతకొచ్చింది. అవును మరి... ముప్పొద్దులా తింటూ పొగరు బాగా తలకెక్కింది గదూ... అందుకే ఇలా వాగుతోంది..."

"ఇదిగో చూడమ్మాయ్... ఎలాంటి గొడవా, జరక్కుండా మావాడు చెప్పినట్టు చెయ్. లేకపోతే నీకు నరకం చూపిస్తాం. మూడో కంటికి తెలియకుండా నిన్ను, నీ కూతుర్ని పాతిపెట్టినా అడిగే దిక్కు లేదు నీకు జాగ్రత్త. మేం మంచోళ్ళం గనుక విడాకులిచ్చుకున్నా కూడా దయదల్చి

నిన్నిక్కడ వుండనిస్తామంటున్నాం. చెప్తుంటే అర్థం జేసుకోవేం? మిమ్మల్ని కాదూ కూడదని, అతి తెలివి ప్రదర్శించబోయావా... నీ పాట్లు కుక్కలు కూడా పడవు. నీ అమ్మ బాబు కాటిక్కాళ్ళు చాచుక్కూచున్నారు. ఎర్రగా బుర్రగా వున్నావని అప్పుడు నిన్ను చూసి మా వాడు మనసు పారేసుకుని నీ మెళ్ళో తాళి గట్టాడుగానీ, నీ ఎనకమాల ఏవన్నా ఎస్టేటులున్నాయా? పెళ్ళిచేసే తాహతు కూడా లేకపోతే నిన్ను తెచ్చి ఆ తంతు కూడా మా ఇంటి దగ్గరే జరిపించాం. అలాంటి నిష్ట దరిద్రురాలివి... నీకీ స్థానం కల్పిస్తే... అందుకు కృతజ్ఞతగా మేం చెప్పినట్టు నడ్చుకోక చావుతెలివి ప్రదర్శించబోకు... ఈ రోజుల్లో దేనికైనా సరే డబ్బుండాలి... అది లేని వాడు ఎందుకూ కొరగాడు. బాగా ఆలోచించుకో..."

* * *

"అమ్మా రోజులు దొర్లుతున్నాయిగానీ ఈ శనిగ్రహం మట్టుకు విడాకులకంగీకరించడం లేదు. రోజురోజుకూ రోజీ నన్ను వత్తిడి తెస్తోంది. ఎలాగే దీన్తో చచ్చేది?"

"అదే నేనూ ఆలోచిస్తున్నాను. ఇదింత మొండి ఘటమని నేనెప్పుడూ ఊహించలేదు. నయానా భయానా ఎన్ని రకాలుగా చెప్పిచూసినా లాభం లేకపోతోంది. తిడితే చెవిటిదాని ముందు శంఖం ఊదినట్టుంటుంది. కొడితే, తన శరీరంగానట్టు దులపరించేసుకుంటుంది. ఆఁ... నాకో భేషైన ఆలోచనొచ్చిందిరా అబ్బాయ్... స్విచ్ ఇక్కడ నొక్కితే లైటు అక్కడ వెలుగినట్టు ఆ పిల్ల దాన్ని మనం ఆయుధంగా వాడుకున్నామనుకో... చచ్చినట్టు మన మాట విని తీర్తుంది... ఏమంటావ్?"

"భేషైన ఆలోచనొచ్చిందే నీకు... ఎలాగైనా, నీ బుర్రని మ్యూజియంలో వుంచాల్సిందేనే సీతా...."

"హుష్... ఆ శనిగ్రహం విన్నదంటే... ముందుజాగ్రత్త పడగలదు..."

"ఆ దాని మొహం. మన ముగ్గురం అది ఒక్కత్తి అది మనల్నేం చేయగలదు? ఒరే అబ్బాయ్... రోజీ పుణ్యమా అని నాటు సారా స్థాయి నుండి కాస్ట్లీ మందులోకెదిగాం. తొందరగా, బాటిల్ పట్రారా... రెండు రౌండ్లు తాగాక దాన్సంగతాలోచిద్దాం..."

"సరే... మీరీ పనిలో పడ్డారంటే టైమే తెలీదు మీకు. ఈ లోపు నేను కాస్త కునుకు తీసొస్తాను... ఒసే సింధూ... రావే... నా కాళ్ళు పట్టుదువుగాని..." ఆవలిస్తూ తన గదిలోకెళ్ళి మంచంమీద వాలింది సీతమ్మ.

కాస్సేపటికల్లా గురకపెడుతూ నిద్రపోయింది. అత్తగారి కాళ్ళు నొక్కుతున్న సింధుకు కూడా మాగన్నుగా నిద్రపట్టింది. సడన్‌గా చంటిపిల్ల కెవ్వున అరవడంతో ఉలిక్కిపడి లేచింది సింధు. ఒక్క ఉరుకున తన గదిలోకి పరుగెత్తికెళ్ళింది. అక్కడ మాంగారు, చంటిపిల్లని ఒక కాలు పట్టుకుని పైకి లేపి తీసుకొస్తున్నాడు. క్షణకాలం గుండె ఆగిపోయినట్టనిపించింది సింధుకు. ఆత్రంగా వెళ్ళి కూతుర్ని అందుకోబోయింది.

"అహ... తల్లి ప్రాణం గిలగిల్లాడిపోతుందేం? అప్పుడే ఏవయ్యిందే... చూడు" అంటూ పై నుండి కిందికి వదిలాడు పిల్లని. కింద పడకుండా పట్టుకుని, బిడ్డని గుండెలకద్దుకుంది సింధు.

ఇంతలోకి సతీష్ లేచొచ్చి నోట్లో ఎర్రగా కాలుతున్న సిగరెట్ తీసి పట్టుకుని పిల్ల వీపున అంటించాడు. గుక్క పట్టి ఏడ్చేస్తోంది పిల్ల. "ఏవండీ దయచేసి దీన్నేవీ చెయ్యకండి, మీ కోపాన్ని నా మీద తీర్చుకోండి... నన్ను కొట్టండి, చంపండి. కాని బిడ్డనేం చెయ్యకండి..." సింధు ఏడుస్తూ బ్రతిమలాడుతోంది.

"నాన్నోయ్... అమ్మ చెప్పింది నిజమే. పిల్ల దగ్గర స్విచ్ నొక్కితే తల్లి దగ్గర లైటు వెలిగింది. మాయల ఫకీరు ప్రాణం ఏడు సముద్రాలవతల చెట్టు తొర్రలో వున్న చిలకలో ఉన్నట్టు నీ కోడలి ప్రాణం ఈ గుంటలో ఉందన్న మాట. ఇంత కాలం టైం వేస్టు చేశాంగానీ, ఈ పనెప్పుడో చేయాల్సింది. నాన్నా నువ్వు దీన్ని కదలకుండా పట్టుకో. ఈ గుంటనీడ్చుకెళ్ళి పెరట్లో నూతిలో పడేస్తాను".


తండ్రీ కొడుకులిద్దరూ మందుమీదున్నం దున, వాళ్ళతో చాల్లేకుండా వుంది సింధు. చంటిదాన్ని లాక్కుని పెరట్లోకెళ్ళిపోయారు. సింధు ఏడుస్తూ వాళ్ళ వెంటబడింది. నుయ్యి దగ్గరకొచ్చి నిలబడి... "ఇప్పుడు చెప్పవే... ఈ విడాకుల పత్రం మీద సంతకం చేస్తావా?... లేదా?"

"చేస్తాను. ముందు నా బిడ్డనిలాగివ్వండి..."

ఎప్పుడొచ్చిందో సీతమ్మ కూడా పెరట్లోకి వచ్చేసింది. "ఇదేంట్రా ఈ తద్దినం ఇక్కడ పెట్టారు? ఎవరికైనా తెలిస్తే గొడవవుతుంది. పదండి లోపలికి..."

"ఛత్.. నీకేం తెలీదు వూర్కో... ఈ సింధు వట్టి మొండిఘటం. దేనికీ లొంగదు. దీనికి గట్టి డోసే ఇవ్వాలి. ఒరే అబ్బాయ్ మీ అమ్మ అలాగే అంటుందిగానీ నీ పని కానివ్వరా... ఇప్పుడే పట్టు బిగించకపోతే... లోపలికెళ్తే మన మాట వినదిది. ఊఁ... పిల్లనెత్తి పట్టుకో. ఇదిగో సింధూ నీ కూతురు కావాలో ఈ విడాకుల పత్రం మీద సంతకం చేస్తావో క్షణాలమీద ఏదో ఒకటి జరిగిపోవాలి..."

తండ్రీ కొడుకులిద్దరికీ మందు బాగా ఎక్కువయ్యి అది పూర్తిగా తలకెక్కి మాటలు తడబడుతూ ముద్దగా వస్తున్నాయి. నిలకడగా నిల్చున్నచోట నిలబడలేకుండా వున్నారు. ఏ క్షణాన తన బిడ్డను నూతిలోకి జారవిడుస్తారోనని సింధు ప్రాణం దడదడలాడిపోతోంది. ఆమెలో ఆ



## ఇలా చేసి చూడండి!

రోజంతా చలాకీగా, ఆనందంగా వుండటం అనేది మన చేతిలోనే ఉంది. అదేం బ్రహ్మవిద్య కాదు.

ఉదయం ఇంట్లో వారందరికంటే ఓ అరగంట ముందు లేచి మీ పనులు తీర్చేసుకుని అంతా లేచే సమయానికి పాలు కాయటం, కాఫీ డికాషన్ తీసుకోవటం, వంట ఇల్లు శుభ్రం చేసుకోవటం పనులు పూర్తిచేసేసుకుంటే మీ పిల్లలు, భర్తతో బాత్‌రూం దగ్గర భేటీ అవరు. మీరెంత హడావుడిలో ఉన్నా, ఒక పది నిముషాలు మీ భార్యా, భర్తలు ఇరువురూ కాఫీతో పాటు కబుర్లు కూడా కలబోసుకుని ఆ రోజు మీ ప్రోగ్రామ్ ఏమిటో నిర్ణయించుకోండి. రోజంతా పని చేయటానికి ఆ కబుర్లు మీ మనసుకి ఒక టానిక్‌లా ఉపయోగిస్తాయి.

అంతా ఎక్కడి వారు అక్కడికి వెళ్ళాక (మీరు ఉద్యోగినిలు కాకపోతే) హాయిగా వేడిగా ఒక కప్పు కాఫీతో, ఏ మేగజైన్ తీసుకుని మీకిష్టమైన శీర్షికలు చదువుకుంటూ రిలీఫ్ అవ్వండి. దాంతో, అస్తమానం పనితో సతమతమవుతున్నాం అన్న ఫీలింగ్ మీకుండదు. వారానికి ఒకసారి, పిల్లలివి, మీవి బట్టలు సర్ది ఉంచండి. అలమారాల్లో. ఏవి పాడయిపోయాయో, ఏవి బాగున్నాయో తెలుస్తుంది.

ఉద్యోగినిలయితే, ఇల్లు చేరగానే మీరు పిల్లలతో కాస్సేపు గడిపి తరువాత వారి అవసరం (పాలు వగైరాలు) తీర్చి, మీరు ఫ్రెషప్ అయ్యి వారిచేత హోంవర్క్‌లు చేయించండి. చిన్నపిల్లలైతే మీ భార్యాభర్తలు పది పదిహేను నిమిషాలు వాకింగ్‌కు వెళ్ళిరండి. మనసు సేద తీరుతుంది. ఒకరికొకరు ఉన్నాం అనే భావన కలిగి, మీకు రేపటి పనిపై రేపటిపై ఆశ మరింత పెరుగుతుంది. వస్తూ వస్తూ మరునాటికి అత్యవసరం అయిన వస్తువులు తెచ్చుకోవచ్చు. పిల్లలు చెప్పిన చిన్నచిన్న ఐటమ్స్ తెచ్చి వారికివ్వండి. వారు ఆనందిస్తారు.

తరువాత అంతా కలిసి కూర్చుని ఆనందంగా కబుర్లు చెప్పుకుంటూ భోజనాలు చేయండి. అందరి మనసులు ఉత్సాహంగా ఉంటాయి.

తరువాత అందరికీ నచ్చిన సీరియల్ ఏదో ఒకటి చూసి, ఓ అరగంట తరువాత అందరూ గుడ్‌నైట్ చెప్పుకుని మంచాలపై వాలితే ప్రశాంతమైన నిద్ర మిమ్మల్ని ఆవరించి రోజంతా పడిన శ్రమని మర్చిపోయేలా చేస్తుందనడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు.

**- కాకరాల భానుమతి**

క్షణాన ఎక్కడ లేని తెగింపూ వచ్చేసింది. బలంగా భర్తని లాగి అతని చేతిలోంచి బిడ్డనందుకుంది. వెనకనుండి మాంగారు కోడలి జుత్తు దొరకబుచ్చుకున్నాడు. ఈడ్చి పెట్టి కాలితో విసురుగా తన్నింది సింధు. వెళ్ళి నూతి గోడకి కొట్టుకుని మారు మాట్లాడకుండా పడిపోయాడు కోదండం. అది చూసి కోడలి దగ్గరకు రావడానికి భయంతో జంకింది సీతమ్మ. తిరిగి కూతుర్ని తన్నుండి లాక్కోబోతున్న భర్తతో తన శాయశక్తులా పెనుగులాడింది సింధు. ఆ పెనుగులాటలో పిల్ల నేలమీదికి జారి పడిపోయింది. కూతుర్ని అందుకోవడానికి కిందికి వంగిన సింధు మరో ఆలోచన చెయ్యకుండా భర్త రెండు కాళ్ళు పట్టుకుని ఎత్తి నూతిలోకి గెంటేసింది.

అంతా గుడ్లప్పగించి చూస్తున్న సీతమ్మ ఒక్కసారి గొల్లుమంది. "హయ్యో... నా బిడ్డని నూతిలోకి గెంటేసింది రాక్షసి... ఎవరైనా వచ్చి నా కొడుకుని కాపాడండి..." గుండెలు బాదుకుంటూ శోకాలు మొదలెట్టింది.

అందరిళ్ళల్లోనూ లైట్లు వెలిగాయి. నలుగురూ పోగయ్యారు. "దీని చేతులిరగ... దీన్కి మాయ రోగంరాను... చెట్టంత నా బిడ్డను నూతిలోకి గెంటేసింది... జమా జెట్టీ లాంటి మాంగార్ని ఒక్కిసుర్న నూతి గోడకేసి కొట్టింది... ఇది ఆడది కాదు... పిశాచి... బాబూ ఆలస్యం చెయ్యకండి... నా కొడుకుని రక్షించండి..."

ఆ రాత్రి టైంలో నూతిలోకి దిగడానికి ఎవ్వరూ సాహసించలేకపోయారు. ఆఖరుకి ఒకతను ముందుకొచ్చాడు. అందరిళ్ళల్లో తాళ్ళు తెచ్చి ఒకదానికొకటి కట్టి అతని నడుంకి బిగించి కట్టుకుని మెల్లగా నూతిలోకి దిగాడు. అతి కష్టంమీద సతీష్‌ని పైకి తీసుకొచ్చాడతను. నీళ్ళు కక్కించారు. కాని, వెన్నుకి బలమైన గాయమయ్యి రక్తం కారిపోతోంది. ఒకరెళ్ళి అంబులెన్స్‌కి ఫోన్ చేసి వచ్చారు.

"దీనికి పాడెగట్ట... నా బిడ్డనే స్థితికి తెచ్చిందో, ముదనష్టంది..." తిడుతూ కోడలి వీపు మీద, చెంపల మీద కొట్టేస్తోంది సీతమ్మ.

"బాబూ.. ఎవరన్నా వెళ్ళి పోలీసుల్ని పిల్చుకురండి... ఇక్కడున్న మీరంతా సాక్ష్యం చెప్పాలి... దీన్ని కటకటాలు లెక్కబెట్టించి చిప్పకూడు తినిపించాలి..."

"చాల్లాల్లే.. ఊర్కోవమ్మా... మొగుణ్ని కొట్టి మొగసాలకెక్కిందన్న సామెతలా... కోడల్ని రాచిరంపాన పెడుతూ ఆ పిల్లమీదే పోలీసులకు కంప్లెయింటిస్తానంటున్నావే? ఇక్కడ జరిగిన భాగోతమంతా మేం చూస్తూనే ఉన్నాం. చూసింది చూసినట్లు పోలీసులకు చెప్తాం. అప్పుడు మీ ముగ్గురూ ఎక్కడుంటారో ఆలోచించుకో. నోరు వాయి లేందని కోడల్ని మీరు రోజూ పెట్టే హింసలు మాకెవ్వరికీ తెలీదనుకోకండి. మీరు మంచి మనుషులుకారని, మీ నోట్లో నోరెట్టడం ఇష్టంలేక మేం మీ ఇంటి వ్యవహారాల్లో కల్పించుకోవడంలేదు. ఈ నిముషాన్న మీ కోడలు ఒక్క మాట పోలీసోళ్ళ చెవినేసిందంటే చాలు..."

ఇంతలోకి అంబులెన్స్ వచ్చింది. సతీష్‌ని ఆసుపత్రికి తీసుకుపోయారు. వెన్నెముక బాగా దెబ్బతింది. మనిషి ప్రాణాల్తో మిగిలాడు తప్ప ఎప్పటికి కోలుకుని లేచి తిరుగుతాడో ... అసలు తిరగ్గలడో లేడో కూడా తెలియని స్థితిలో ఉన్నాడు సతీష్.

రోజులు గడుస్తున్నాయిగానీ సతీష్ పరిస్థితిలో మార్పు లేదు. డాక్టర్లకు మందులకు డబ్బులు విపరీతంగా ఖర్చయిపోతుంది. రోజీ దగ్గరకెళ్తే మొండి చెయ్యి చూపించింది. మరెప్పుడూ తనింటి గడప తొక్కవద్దంది. ఇంట్లో గడవడం కూడా చాలా కష్టంగా వుంది.

"ఏవండీ... మీరు ఒక్కసారి అబ్బాయి ఆఫీసుకెళ్ళి వాళ్ళ ఆఫీసులోనే కోడలికేదన్నా పనిప్పించమని ఆఫీసరుగార్నడగండి" సీతమ్మ భర్తకు, సలహా ఇచ్చింది.

"దానికా? దానికుద్యోగం ఇప్పిస్తే మనకేంటే లాభం? ఉద్యోగం దొరికాక అది మనల్ని చూస్తుందంటావా?"

"దాని మొహం... అది మనల్ని చూసేదేంటి? మనమే దాన్ని చూడాలి. దాని పనల్లా ఇంట్లో చాకిరీ చేసుకెళ్ళి ఆఫీసులో చాకిరీ చేసి రావడమే. నెలజీతం తెచ్చి మన చేతిలో పోస్తుంది. రోజీ... రోజీ అంటూ దాన్నట్టుకు వేల్లాడితే. అది చూడండి ఎంత పని చేసిందో... నీతిమాలింది... కొంతకాలం మనవాడితో తిరిగిన విశ్వాసమన్నా లేకుండా నోటికొచ్చినట్టు వాగి... ఒక్క పైసా అన్నా విదిల్చింది కాదు..."

"అలాంటి వాళ్ళంతేనే. దానిక్కావల్సింది...



## పూర్ అమీషా

అమీషాపటేల్ హిందీలో సక్సెస్ అవకపో వడంతో దక్షిణాది చిత్రాలపై మొగ్గుచూపడం మొదలుపెట్టింది. కానీ తమిళంలో ఆమె నటించిన తొలిచిత్రం బాక్సాఫీస్ వద్ద ఫట్ మనడంతో ఏం చెయ్యాలో దిక్కుతోచక మళ్ళీ బాలీవుడ్‌కు వచ్చి చేరింది. బాలీవుడ్‌లో ఇప్పుడు అమీషాకు ఛాన్స్‌లు దొరకడం అతి కష్టంగా ఉంది. దీనితో నిర్మాతలను, హీరోలను కాకపట్టేపనిలో ఉంది. ప్రస్తుతం అమీషాకు కేవలం అర్జున్ రాంపాల్ మాత్రమే సపోర్ట్‌గా నిలబడ్డాడని బాలీవుడ్ భోగట్టా.

దానవసరాలు తీర్చే మగాడు. మనబ్బాయి లాంటి వాళ్ళనెందర్ని మార్చిందో ... ఇంకా ఎందర్ని మారుస్తుందో... మనవాడితో తాళి కట్టించుకున్నా వీడితో ఎక్కువ కాలం వుంటుందన్న నమ్మకం నాకు లేదు. ఈలోపు దాని దగ్గరున్నవన్నీ చక్కబెట్టి మూటగట్టెయ్యొచ్చనుకున్నాను. ఈలోపిలా జరిగింది. అసలు దీనికంతటికీ కారణం ఆ శనిగ్రహం. దాన్నూరికే వదల కూడదు''.

"నిజమే... కాని కాస్త నిగ్రహించుకోండి. ముందు నేను చెప్పినట్టు చెయ్యండి. ఇక మనవాడు లేచి తిరుగుతాడని, ఉద్యోగం చేస్తాడని నమ్మకం కలగడంలేదు. ఆ ఆఫీసరు కాళ్ళావేళ్ళా పడి ఏదన్నా పని కోడలికి వేయిస్తే అదే మనకి ఆధారమవుతుంది''.

ఆరోజే కోదండం కొడుకు పనిచేసే ఆఫీసుకెళ్ళాడు. సతీష్ పనిచేసేది ప్రయివేటు కంపెనీ. ఆ కంపెనీలో చాలా అవకతవకలకు పాల్పడి కంపెనీ సొమ్ము దుర్వినియోగం చేసినందుకు అతన్ని పనిలోంచి తొలగించాలని నిర్ణయించుకుంది మేనేజ్‌మెంటు. ఆ మాటే కోదండంతో చెప్పారు.

"మీ అబ్బాయి లేవలేని పరిస్థితిలో ఉన్నాడని, దయతల్చి వదలిపెడ్తున్నాంగాని లేకుంటే తనీపాటికి జైల్లో వుండేవాడు''.

కోదండం కన్నీళ్ళు పెట్టుకుంటూ ఆఫీసరు కాళ్ళమీద వాలిపోయాడు. "అయ్యా తమరు దయచూపించి మా కోడలికి ఏదొక పని ఇప్పించకపోతే... చంటిపిల్లతో కలిపి కుటుంబం మొత్తం ఏ విషమో మింగి ప్రాణాల్లు తీసుకోవాల్సిందే...'' తన గోడు వెళ్ళబోసుకున్నాడు. జాలి గుండె గల ఆఫీసరు యాజమాన్యానికి నచ్చచెప్పి టెంపరరీ పోస్టు ఒకటి ఖాళీగా వుంటే వెంటనే సింధుని ఆ పోస్టులో అపాయింట్ చేసుకున్నారు.

మొదటి నెల జీతం అందుకోగానే అట్నుండటే పుట్టింటికెళ్ళి తల్లిదండ్రుల్ని వెంట బెట్టుకొచ్చింది సింధు. వాళ్ళను చూడగానే షాక్ తిన్నట్టయినారు సీతమ్మ, కోదండం. ఆ వెనకే కోడలిమీద నిప్పులు చెరిగారు.

"ఏంటే ఈ ముష్టాళ్ళనిక్కడికి తీసుకొచ్చావు? ఎంత ధైర్యమే నీకు? ఊఁ వీళ్ళని తక్షణం ఈ ఇంటి గడప దాటించు...'' గుడ్లురిమారు.

"హుష్... ఎక్కువ మాట్లాడొద్దు... ఇహ నుండి ఈ ఇంట్లో నా మాటే శిలాశాసనం. నేను చెప్పినట్టు అంతా విని తీరాలి. ఇంతకాలం మీ కొడుకు సంపాదిస్తుంటే మీరు రాజభోగాలనుభవించారు. ఇప్పుడు అలాంటి టైము నా తల్లిదండ్రులకొచ్చింది. ఇక్కడుండ డాన్కి మీకు కష్టంగా వుంటే తక్షణం ఈ ఇల్లొదిలిపోండి. నాకేం అభ్యంతరం లేదు. నా తల్లిదండ్రులిద్దరిదీ కూర్చుని తినే వయసు. ఇంట్లో ఏ పనీ చేయటానికి వీళ్ళకి ఓపికా లేదు. అలాంటి ఓపిక మీకింకా చచ్చిపోలేదు. ఇవ్వాల్టి నుండి ఇంట్లో పని, పాటలన్నీ మీ 'ఇద్దరూ చూసుకోవాలి. అన్నింటికంటే ముఖ్యమైనది, నా బిడ్డని, నా తల్లిదండ్రుల్ని జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత మీది. దానిలో ఎలాంటి లోపం జరిగినా సహించను, క్షమించను. ఆ రోజుతో మీరీ ఇంట్లో స్థానం కోల్పోతారు. మీకు పెట్టే తిండి ఏ పనిమనిషికి పెట్టినా విశ్వాసంగా ఇంట్లో పడుటుంది. మైండిట్...''

తల్లిదండ్రులిద్దరికీ ఆసరాగా మధ్యలో నిలబడి వాళ్ళ చేతుల్ని గట్టిగా పట్టుకుని మెల్లగా నడిపించుకుంటూ లోపలికి తీసుకెళ్తున్న సింధును చూసిన సీతమ్మ, కోదండంలకు అది కలా? నిజమా తేల్చుకోలేని అయోమయవాస్థలో వెయ్యి వోల్టుల కరెంటు షాకు కొట్టినట్టు ఎక్కడి వాళ్ళక్కడే నిలువు గుడ్లేసుకుని ఉండిపోయారు.

❋

## శ్రియ మాయ

ప్రస్తుతం టాలీవుడ్‌ను హీరోయిన్ శ్రియ తన మాయాజాలంతో ఆకట్టుకుందేమోననిపిస్తోంది. శ్రియా ఇప్పుడు ఏకంగా ఐదుగురు పెద్ద హీరోలతో నటిస్తూ బిజీ అయిపోయింది. చిరంజీవి, మహేష్, నాగార్జున, వెంకటేష్, తరుణ్, ఉదయ్‌కిరణ్‌లతో నటిస్తోంది. ఏకకాలంలో ఇంతమంది హీరోలతో నటించడం శ్రియాకే చెల్లింది. ఆర్తీ అగర్వాల్‌తో నెంబర్‌వన్ స్థానానికి పోటీపడుతున్న శ్రియ టాలీవుడ్ హాట్ కేక్‌గా పేరు తెచ్చుకుంది.

